# తలవని తలంపు ★ శ్రీమతి వజ్ఝల లక్ష్మీకాంతంగారు

రామారావు అప్పుడే ఆఫీసునుంచివొచ్చి గదిలో ఈజీచైరులో కూర్చుని, ఆలోచిస్తున్నాడు తన స్కూలు జీవితం గురించి. రామారావు స్కూలు ఫైనల్ చదువుతుండగా, సరోజకూడ తరుడుఫారం చదువుతూవుండేది. ఆమెకప్పుడు పదిహేనేళ్లు వుంటాయి. తను ఆమెను ప్రేమించేడు కాని, ఆమె ప్రేమించిందోలేదో అతనికి తెలియదు. కాని, ఆమెకళ్లు అతన్ని ప్రేమిస్తున్నట్టే వుంటాయి. ఆమెను స్కూల్లో చూడ్డమేకాని ఆమె ఎక్కడ వున్నది అతనికి తెలియదు.

ఒకనాడు రామారావు కుర్చిలో కూర్చునీ, ఎదురింటిమేడమీదకి దృష్టిమరలించాడు. రామారావు ఆశ్చర్యపోయేడు. రోజూ తన స్కూల్లో చూస్తూన్న సరోజ కనిపించింది. అతని ఆనందానికి మేరలేదు.

సరోజ రామారావు దగ్గరకు వచ్చింది లెక్కలు అడగడానికి; రామారావు చెప్పేడుకూడ. సరోజ తండ్రి రామారావు దగ్గరకు అంతకుముందేవచ్చి, మాసరోజకు లెక్కలు కొంచెం డొటుగా వున్నాయి మీరుకాస్త చెప్పాలి అని అన్నాడు. రామారావు ఆనందానికి మేరలేదు. సరోజ అప్పుడప్పుడు రామారావు దగ్గరకు వస్తూవుండేది.

దీపావళి పండుగ వచ్చింది. సరోజ తండ్రి రామారావు దగ్గరకువచ్చి, "ఇవాళ దీపావళి, మా యింటికి భోజనానికి రావాలి" అని పిలిచేడు. రామారావు ముందు తటాపటాయించేడు. 'కాని' ఆయన బలవంతంమీద "సరె" అన్నాడు. దీపావళీ రోజు సరదాగా గడిచింది, ముఖ్యంగా సరోజ పాటవల్ల. ఆమెకు అంత మధురమైన గొంతుక వుందనీ, సంగీతం అంత గొప్పగా వచ్చునని అతనికి ఇదివరకు తెలియదు. భోజనాల ముందర సరోజ తండ్రి "మా అమ్మాయి, వీణ వాయిస్తుందండి" అని అన్నాడు. "అలాగనా" అన్నాడు రామారావు తన ఆనందాన్ని వెల్లడిస్తూ.

భోజనాలు అయ్యాక, రామారావు సరోజ తండ్రితో అన్నాడు, "మీ అమ్మాయిచేత ఒక్క పాట పాడించండి" అని. అప్పుడు సరోజ ఎంత బాగా పాడింది! ఆ పాట విన్నంతసేపు అతను ఈ లోకాన్నంతటిని మరిచిపోయేడు; కనీసం అలా అనుకున్నాడు.

ఆమె అప్పుడప్పుడు వస్తూవున్నది. ఆమె వచ్చినప్పుడల్లా పాటపాడమని అడుగుతూ వుండేవాడు, ఆమె పాడుతూ వుండేది.

ఇంకపరీక్షలు, దగ్గర పడుతూ వున్నాయి, బాగా చదవ నారంభించేరు. పరీక్షలు అయేయి. స్కూలుకి శెలవలు ఇచ్చేశారు. ఓనాడు రామారావు, సరోజ, ఇద్దరూ బీచికి వెళ్ళారు. అక్కడ రామారావు, తన ప్రయాణం గురించి చెప్పాడు, తన వూరు వెళతానని. ఆమె ముఖం ఎర్రపడి కళ్లంట నీరు వచ్చింది. అది రామారావు గమనించాడు. ఆమె రెండు చేతులు పట్టుకుని, స్కూలు తెరవక ముందరే వస్తానని చెప్పాడు. ఆమె, తన ప్రేమను వెల్లడిచేసింది. తన్నే కాని మరొకరిని పెండ్లిచేసుకోనని. తనుకూడ అలాగే చెప్పాడు. ఇద్దరూ ప్రమాణాలుకూడ చేసుకున్నారు.

తను, స్కూలు తెరవకముందే వచ్చాడు, "కాని" వాళ్లులేరు. అక్కడ వున్నవాళ్ల నడిగితే, సరోజ తండ్రికి వొంట్లో బాగుండలేదనీ, వాళ్ల స్వస్థలం వెళ్ళిపోయేరని చెప్పారు. నిరాశతో వెళ్లిపోయాడు.

ఈ రెండు ఏండ్లలోగా ఆమెకు పెండ్లి అయిందో లేదో! అప్పటినుంచి వాళ్ల జాడ, ఇప్పటికి కూడ తెలియదు. ఈ విషయం రోజూ ఆలోచించడం అతనికి ఒక అలవాటయిపోయింది.

ఇంతట్లోకి తండ్రిదగ్గరనుంచి వుత్తరం వచ్చింది. తన్నిరమ్మనమని, పెండ్లిసంబంధం చూశారని. రామారావు ఇంతకుముందు చూసిన ఏఒకపిల్ల నచ్చలేదు. రామారావుకు సరోజనితప్ప మరివొకపిల్లని చేసుకోడం ఇష్టంలేదు. కాని, తనతండ్రి గట్టిగా వుత్తరం వ్రాశాడు, ఈ సంబంధమేనా చూసిఒప్పుకోమని. రామారావు ఆఫీసుకి శెలవుపెట్టి వెళ్లక తప్పింది కాదు.

♦ ♦ ♦

సరోజతల్లి, సరోజతో "నువ్వు ప్రేమించిన అతను ఇవాళ నిన్ను చూసేందుకు వస్తాడు. నువ్వు పట్టిన పట్టు విడవకుండా చేసినందుకు ప్రతిఫలం వచ్చిందిలే, జడాగ్రత్తా వేసుకో" అని తల్లిచెప్పగానే సరోజకు పట్టలేని ఆనందం కలిగింది.

రామారావు చూసేందుకు వచ్చేడు పిల్లని. ఆశ్చర్యం! తనుపెళ్లి చేసుకుంటానని ఎవరికివాగ్దానం చేశాడో, ఆమె! అతను, తనకళ్లని నమ్మలేక పోయాడు. కలా, నిజమా, అని భ్రమించాడు.

ఆనాడు దీపావళి. సరోజ, రామారావు, చాల సంతోషంగా వున్నారు. భోజనాలముందర రామారావు "మనం స్కూల్లో చదువుతూవున్నప్పటి దీపావళి వచ్చింది" అనేసరికి, సరోజకు జ్ఞాపకం వున్నట్టు, అతనివేపు చూసింది. "ఏది ఇవాళకూడ నీ మధురమైన కంఠస్వరముతో ఒక్కపాటపాడు" అని అడిగాడు. ఆమె, పాడేసరికి అతను ఈ లోకాన్నే మరిచిపోయాడు. దీపావళి, సరదాగ వెళ్లిపోయింది.





జండుబాలామృతము

క్షీణించి అనారోగ్యవంతులుగా నుండు బిడ్డలకిది యమృతమువంటిది. వారికి ఆకలిని వృద్ధిపరచి ఆరోగ్యము నిచ్చును.

పిల్లలకు దంతములు మొలుచునప్పుడు కలుగు నొప్పులను పోగొట్టును. కాళ్లుచేతులు శుష్కించి కడుపు పెద్దదిగా నున్న బిడ్డలకిది దివ్యౌషధము, జీర్ణించిన జలుబు, దగ్గు మొదలగు వాటినికూడ నివారించును.

బుడ్డి ఒకటికి రూ. 1-2-0.

ప్రొద్దుటూరు - వాసుబ్రదర్స్,
చిత్తూర్ - శ్రీ శాయి మెడికల్ స్టోర్స్,
బొబ్బిలి - శ్రీ రంగా కంపెనీ,
విజయనగరం - ఢిల్లీ బ్రదర్స్, కస్బా,
బళ్లారి - లక్ష్మీ కంపెనీ, బెంగుళూరురోడ్డు,
అనంతపురం - భవానీ మెడికల్ స్టోర్సు,
ధర్మవరం - M. J. & కాశీరావు,
హిందూపురం - శాంతీ స్టోర్సు.